ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 17 మే, 2025 | పేజీలు : 08

# యుద్ధం ఆపాలి.. ఉగ్రవాదులను అణచివేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఇకనైనా ఆపాలి, సామాన్య ప్రజల ప్రాణాలను హరించే పాకిస్తాన్ ఉగ్రవాదులను తుద ముట్టించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లిలో గల కురుమ సంఘం భవనంలో సిపిఐ పార్టి నాయకులు నాల్కపల్లి దావీద్, ఊడుగుల జయమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సీపీఐ పార్టి మండల నాల్గవ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఆదిసాయన్న, పాతూరి సుగు ణమ్మ, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. రాజారెడ్డి మాట్లా డుతూ కార్పోరేట్ శక్తుల చేతిలో దోపిడీకి గురవుతున్న కార్మికులకు సీపీఐ అండగా ఉంటుంది. బూమల్ల సుధా కర్ ఆధ్వర్యంలో 20కుటుంబాలు సీపీఐలో చేరగా వారికి రాజారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల కార్యదర్శి యాదగిరి, పార్టీ నాయకులు సోమయ్య, ఎల్లయ్య, దానియల్, మల్లేష్, నాగేష్, అంజయ్య, రామ చంద్రయ్య, అబ్బయ్య, రవి, శ్రీను పాల్గొన్నారు.

### కొనుగోళ్ల కేంద్రం నుండి ధాన్యం రవాణాలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి/కొండాపూర్ :** దాన్యం కొను గోళ్ల కేంద్రాల నిర్వహణ రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, ఆకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.తెలిపారు. దాన్యం కొనుగోళ్ల ,కొనుగోలు కేంద్రాల నిర్వహణ ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబందిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్క్రాంతి వల్లూరు హెచ్చ రించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో నడుస్తున్న దాన్యం జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణపై తీరును పరిశీలిం చారు.కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఆకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఏలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల వల్ల దాన్యం తడిసిపోకుండా నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని దాన్యం కొను గోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పిలిన్లు) గన్ని సంచులు సిద్దంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఐకేపి శాఖల ఆద్వర్యంలో నడుస్తున్న దాన్యం కొను గోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు దర లకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఏలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని గన్ని సంచులు, టార్పాలిన్లు వంటి అవసరమైన సామాగ్రి ని ముందుగానే అందు బాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాలలో నిల్వ చేసిన దాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని రవాణాలో ఏలాంటి ఆటం కాలు లేకుండా ట్రాక్టర్లు ,లారీలు, వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందుస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. జొన్నలకు ఏం,ఎస్. పి ద్వారా గిట్టుబాటు ధర రూ. 3371 అందిస్తోందని, ఇదే మార్కెట్లో రైతు లకు వస్తున్న ధరతోపోలిస్తే రూ. 1400 అధికమని తెలిపారు.

# సిపిఐ పోరు వల్లే నీళ్లు



### సిపి ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** పార్టీల ఫిరాయిం పు చట్టంను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుం దని , ఫిరాయింపు చట్టంను పటిష్టం చేయా లని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అయన సిద్ది పేట జిల్లా హుస్నాబాద్ కేంద్రంలో సిపి ఐ పార్టీ కార్యలయంలో జిల్లా కార్యదర్శ మంద పవన్తో కలిసి ఏర్పటు చేసిన విలేకరుల సమా వేశంలో అయన మాట్లాడుతూ గత కేసీఅర్ పాలనలో ఎమ్యెల్యేలకు పార్టీల ఫిరాయిం పును ప్రోత్సహించింది అ పార్టీ అయిన నేడు బిఅర్ ఎస్ పార్టీ నేతలు ఫిరాయింపుదారుల చర్యలు తీసుకోవాలని గగ్గోలు పెట్టండం చూస్తుంటే సిగ్గెస్తుందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం పార్టీ ఫరాయింపుల చట్టంను పటిస్ఠం చేసి రాజ్యాంగను గౌరవం పెంచాలని అన్నారు. అధికారం పార్టీలు తమ స్వార్థ రాజకీయాలను కోసం అధికారులను బెదిరిం చడం చట్టలను గౌరవించరపోవడం పరిపాటి అయిందని అన్నారు. నేడు సిపి ఐ పోరాటం తోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో సాగు నీరు అందుతుందని అన్నారు. 10 ఏళ్ల బిఅర్ ఎస్ పాలనలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయ కుండ వదిలేసిందని అన్నారు గౌరవెలి ప్రాజెక్టు కోసం కాంగ్రేస్ ప్రభుత్వం ఏలాంటి సర్వేలు చేయకుండ 473 కోట్లు కేటాయించి కాని సర్వేలేదు పనులు మొదలు కాలేదు, నేటికి ఉపకాల్వలను పూర్తి చేయలేదని అన్నారు. ఇప్పటికైన యుద్ధప్రాతి ప్రాధికన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి హుస్నా బాద్ మెట్ట ప్రాంతం నీరు అందించి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శ గడిపె మల్లేశ్, ఎడల వనేశ్. సత్యానా రయణ, అశొక్, పోతుగంటి వెంకటరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కుటుంబ సభ్యులతో పుష్కర స్నానాలు ఆచరించిన భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/ కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క శుక్రవారం కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించారు. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి బయలుదే రిన భట్టి విక్రమార్క రోడ్డు మార్గంలో శుక్రవారం సాయంత్రం త్రివేణి సంగమ సరస్వతి పుష్కర ఘాట్ కు చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క దంపతులు కుటుంబ సభ్యులతూ త్రివేణి సంగ మంలో పుష్కర పుణ్యస్నానాలు ఆచరించారు. నదిలో వీరికి వేదపండితుల ఆధ్వర్యంలో సరస్వతీ పుష్కర సంకల్ప సిద్ధి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి దంపతులు సరస్వతీ పుష్కర నదీమాతల్లికి సారె, చీర సమ ర్పించారు. అనంతరం సరస్వతీ పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ సరస్వతి మాత విగ్రహాన్ని దర్శించుకు న్నారు. అనంతరం త్రివేణి సంగమ పుష్కర ఘాట్ వద్ద కాశీ పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన నవరత్న హారతి కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొని ఆద్యంతం మహా క్రతువును కుటుంబ సభ్యులతో కలిసి తిల కించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ రాహుల్ శర్మ తదితర దేవాదాయ, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# భక్తజన పరవశం





## అసౌకర్యం కలగకుండా చూడాలి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో రెండో రోజు కొనసాగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సరస్వతీ పుష్కర ఘాట్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. సరస్వతి పుష్కర ఘాట్ ప్రాంతంలో భక్తులకు అందుబాటులో ఉండే సదుపాయాలు, సేవల ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లు, భక్తులకు సరఫరా చేసే తాగునీరు,ఆరోగ్య సదుపాయాలు, భద్రత ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుష్కరాలకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, శాసన సభ్యులు మక్కన్ సింగ్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టాళ్లు ఏర్పాటు చేసిన వారితో ఫోటోలు దిగి వారిని అభినందించారు.



# ఆవు దూడలు తరలిస్తున్న ముగ్గురిపై కేసు

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: ఆవు దూడలను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని వంగర పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ దివ్య తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల సరిహద్దులోని రాంనగర్ తండా వద్ద ప్రొబిషన్ ఎస్ఐ హేమలత సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో హుస్నాబాద్ నుంచి బొలెరో వాహనంలో ఆవు దూడలను గుర్తించారు. ఎండి జాఫర్, ఇబ్రహీం, కనకం సదానందం అనే ముగ్గురు వ్యక్తులను విచారించగా ఆవుదూడల మాంసం బక్రీద్ రోజు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు చెప్పారు. దూడలను తరలిస్తున్న ట్రాలీతో పాటు ముగ్గురు వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు రమేష్, రాజు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపి పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపి పార్టీల నుండి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల సమక్షంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు రమేష్, భాస్కర్, శ్రీనివాస్, వెంకన్న, రాములు, శ్రీకాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/పాలకుర్తి: ఈనెల 22, 23వ తేదీలలో ఈరవెన్ను గ్రామంలో రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో సీపీఎం శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించాలని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పంట పొలాలకు వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎ మదార్, సాయిలు, శోభన్‌రాజు, రాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పట్నంశెట్టి కుమారస్వామి, రేణుక దంపతుల కుమార్తె భార్గవి సోమరాజు వివాహానికి సామాజిక సేవకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో శివకుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పురపు సిద్దారెడ్డి, ఉమ్మెంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ, ప్రభాకర్, భద్రయ్య, రమేష్, సిద్దిరాజ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతం కోసం నాయకత్వం కృషి



ప్రజాపక్షం/నల్లబెల్లి : గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల నాయకత్వం కృషి చేయ్యాలని నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవ రెడ్డి అన్నారు . శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగలి ఫంక్షన్ హాల్‌లో సంస్థాగత నిర్మాణ సన్నాహ సమావేశం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి మాట్లాడారు . ఈ సందర్భంగా నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించుటకు మండల నాయకులు ముందుండి పని చేయ్యాలన్నారు . సంస్థాగత ఎన్నికల నిర్మాణంలో మండల నాయకత్వం మార్పు తీసుకు రావాలని రాబోయే రోజుల్లో కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందన్నారు . ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయ్యాలని కోరారు . ప్రజాపాలనలో పేద ప్రజలకు మేలు కలుగుతుందని పార్టీ బలోపేతం కోసం మండల నాయకత్వం పని చేసి ఇందిరమ్మ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయ్యాలన్నారు . ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేంధర్‌రావు ,నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,పిసిసి సభ్యులు పెండెం రామానంద్ , జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,కార్యదర్శి చార్ల శివాకుమార్‌రెడ్డి ,వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్ వైనాల అశోక్ ,పార్వతమ్మ ,జ్యోతి ,ఎర్రబెల్లి రఘుపతి రావు తదితరులు పాల్గోన్నారు .

# హమాలీ కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో హమాలీ కార్మికునిగా పనిచేస్తున్న శివరాత్రి శ్రీను ఎండ తీవ్రతను తట్టుకోలేక విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయాడు. అతని సేవలను స్మరిస్తూ ఇటీవల శ్రద్ధాంజలి సమావేశంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అతనికి రూ. 11 వేలు ఆర్థికసాయం ఛాంబర్ తరపున అందచేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయినందున వ్యవసాయ మార్కెట్ నుంచి చట్టపరంగా అతనికి రావాల్సిన పరిహారాలను అందించి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వ్యవసాయ మార్కెట్ అధికారులను లేఖ ద్వారా కోరారు. కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ తప్పక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ కోశాధికారి అల్లె సంపత్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు సూర రమేష్, చిల్లీస్ సెక్షన్ కార్యదర్శి లోలాక రపురి సురేందర్, గుమాస్తా సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం, కార్యదర్శి సులగం గోపాల్, వివిధ హమాలీ కార్మిక సంఘాల ప్రతినిధులు, వివిధ సెక్షన్ల గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెను సమస్య డెంగీ వ్యాధి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: ప్రజారోగ్యానికి పెను సమస్య డెంగ్యూ వ్యాధి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ అన్నారు. జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూసెంటర్ వరకూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని డిఎంఅండ్‌హెచ్ఓ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషి చేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని అన్నారు. ఇది మానవ ప్రేరేపిత వ్యాధని, దోమలు వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తున్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారు సూచించారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుప్రక్కల ఉండకూడదని ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ఫ్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉంటుందని వారు తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పించాలని వారన్నారు. డబ్ల్యు హెచ్ ఓ నివేదిక ప్రకారం గడచిన రెండు సంవత్సరాల్లో 52లక్షల డెంగీ కేసులు నమోదయ్యాయని, ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యువాత పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ వాధికి ఇప్పటి వరకూ ఖచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులోకి వేవని దోమల నివారణ, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పడడటమే దీనికి నివారణ చర్యలని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, హర్షవర్ధన్, జిల్లా డిప్యూటీ మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇంచార్జి డిపిహెచ్ఎన్ఓ సక్కుబాయి, కెవి రాజు,పురుషోత్తం గోపిచంద్, శ్రీరాం, వొబిలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/కాజీపేట : సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం దినపత్రిక విలేఖరి వెంపటి శంకరయ్య ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందగా ఆయన కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుండి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్ అందించగా ప్రజాపక్షం జర్నలిస్టుల తరుపున పత్రిక జిల్లా ప్రతినిధి, జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ రూ. 12,500 ఆర్థిక సహాయం శంకరయ్య భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కార్యదర్శి కట్కూరి రవికుమార్, పాత్రికేయులు బొల్లె వెంకటస్వామి,వెంపటి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శంకరయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని,ప్రెస్ అకాడమీ నుండి వచ్చే ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ అందేలా కృషి చేస్తామని అన్నారు.

# లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవం



ప్రజాపక్షం/మంగపేట: మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉ॥ 8 గం॥ చతుస్థనార్చన ఉ॥ 9 గం॥ ఉత్సవ మూర్తులకు అభిషేకం ఉదయం 10 గం॥ చక్రస్నానం సుదర్శన నారసింహ హవనం సా॥ 5 గం॥ నుండి మహాపూర్ణాహుతి నాగవెల్లి ద్వాదశ ఆరాధనలు పుష్పయాగం నివేదన మహాకుంభప్రోక్షణ తీర్థగోష్ఠి ప్రసాదం వినియోగం భద్రాచలం సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చక బృందంచే నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నెట్‌బాల్ స్టేట్ లెవల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో నెట్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సాయంత్రం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, శివరాజ్ యాదవ్‌తోపాటు పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహశీల్దార్ ప్రకాశ్ రావు సందర్శించారు. వర్షాలు పడుతున్నా అధికారుల ఆదేశాల మేరకు ఆలీంపూర్, రామచంద్రాపూర్, కేశిరెడ్డిపల్లి, తదితర గ్రామాలలోని కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎంత ధాన్యం ఉంది, ఎంత స్టాక్ ఉంది, గన్నీ బ్యాగులు ఉన్నాయా లేదా మిల్లర్లకు పంపిన ధాన్యానికి సకాలంలో డబ్బులు జమ అవుతున్నాయా లేదా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలలోని నిర్వాహకులు నిర్లక్ష్యం వీడాలన్నారు. లారీలను సకాలంలో తెప్పించి ధాన్యం వర్షానికి తడవకుండా మిల్లర్లకు తరలించాలని, రైతులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నిర్వాహకులు, సీసీలు ఉన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ఈ నెల 26, 27 తేదీల్లో హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదల సమస్యలు, ముఖ్యంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు, సాగుభూములు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నడుపుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశంలో పాలకులు మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా 2వ మహాసభలు జరగబోతున్నాయని, జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గోకుల రాజయ్య, శాఖ సహాయ కార్యదర్శి రాజారావు రత్నం, నాయకులు రాజారావు రాజు, అంబాల గట్టయ్య, మునిగాల రాజు, రాజారావు దేవయ్య, భూషణం, మడికంటి లావణ్య, సుజాత, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిద్దాం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడిచినా మెజార్టీ ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉన్నారని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించాలంటే బహుజన రాజ్యములోనే సాధ్యమని కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో దళిత బహుజనులు ఐక్యతగా రాజకీయ చైతన్యం చెంది బహుజన రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం జరిగిన మారోజు వీరన్న 26 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కుల వర్గ నిర్మూలన జమిలి పోరాట యోధుడు, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తి నేటి బహుజన ఉద్యమాలకు చాలా అవసరమని బ్రాహ్మణీయ భావజాలంతో వేల కులాలుగా విడగొట్టబడిన దళిత, ఆదివాసీ, బహుజన కులాలు ఎంతో దోపిడీకి గురవుతున్నారని, శత్రువు ఎవరో మిత్రువు ఎవరో తెలియని బానిసత్వంలో బహుజన సమాజముందని, నిత్యం శ్రమలో, ఉత్పత్తిలో జీవనం కొనసాగిస్తున్న బహుజన శక్తిని రాజకీయ శక్తిగా మార్చాల్సిన అవసరముందని, బహుజన సమాజం నుండి ఎదిగిన వారు మిగతా సమాజ అభివృద్ధికి కృషి చేసిన నాడే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్, ఎంసిపిఐయు హనుమకొండ జిల్లా కార్యదర్శి హంసరెడ్డి, బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి నేదునూరి రాజమౌళి, బి.సి మేధావుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అద్యక్షులు కొంగ వీరాస్వామి మాట్లాడుతూ ఉదార స్వభావ రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఉగ్రవాద రాజకీయాలను చేస్తుందని, మెజార్టీ ప్రజలైన బహుజన సమాజాన్ని విడదీసి ఆదివాసులు, దళితులపై దాడులు చేస్తూ, చంపుతూ హింసా రాజకీయాలకు తెగబడిందని, బి.సి ప్రజల శ్రమను దోచుకొని అణచివేస్తున్నారని అన్నారు. ఇండియాలో ఏమి చేయాలి, ఎలాంటి ఉద్యమాలు చేయాలో 27 ఏండ్ల క్రితమే సూత్రీకరించారని, కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాల్లో ఉన్న లోపాలను ఎత్తి చూపి ప్రజలు స్వీకరించే ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నున్న అప్పారావు, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, ఎ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, ఎంసిపిఐ నాయకులు చీపురు ఓదయ్య, ఐతం నగేష్, న్యాయవాది అనిల్, వివిధ సంఘాల నాయకులు రాసమల్ల లక్ష్మణ్, పెండెల సంపత్, జంగిలి శ్రీనివాస్, పెండ్లి అశోక్ బాబు, పి వెంకటాచారి, ఎన్ రవికుమార్, రాచమల్ల శ్రీనివాస్, బానోత్ సునీల్ నాయక్, నారాయణగిరి రాజు, బిరుదు రాజు శ్రీధర్ రాజు, ఫరీద తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎంపి రవిచంద్ర




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని,దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు.అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.మరిన్ని వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే తుది శ్వాస విడిచారు.విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో,ఎవరిని కలవాలో,అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది.ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు.ఇందుకుగాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు.దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది.శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు,స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దోమల నివారణ సామాజిక బాధ్యతగా భావించాలి




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** దోమల నివారణ సామాజిక బాధ్యతగా ప్రజలందరూ భావించినప్పుడే, డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చునని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలలో అవగాహనను పెంపొందించి దోమల నివారణకు ముందస్తు చర్యలకు ప్రజలను చైతన్యపరచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని తెలిపారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరచుకొని గ్రామాలలో పారిశుధ్యం, దోమల లార్వా నివారణ చర్యలైన ఆంటీ లార్వా స్ప్రేలు, నీటి నిలువలపై ఆయిల్ బాలు వేయడము, ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. పర్యవేక్షణ, పరిసరాల పరిశుభ్రత, నీటి నిలువలపై మూతలు పెట్టాలని దీని ద్వారా దోమలు పుట్టకుండా ఉంటాయని వివరించారు. దోమతెరలు వాడాలని, మస్కిటో కాయిల్స్‌ను ఉపయోగించాలని వోడమాస్ స్క్రీన్‌లను రాసుకోవాలని సాయంత్రం 5 గంటల నుండే ఇంటి తలుపులు, కిటికీలు మూసివేయాలని పూర్తిగా శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలను ధరించాలని, దీని ద్వారా దోమలు కుట్టకుండా ఉంటాయని వివరించారు. డెంగ్యూ వ్యాధి టైగర్ మస్కిటో కుట్టినప్పుడు దానిలోని వైరస్ మానవుల శరీరంలోకి ప్రవేశించి రెండు నుండి ఏడు రోజులలో అధిక జ్వరం వస్తుందని, శరీరంపై రాషెస్ ఏర్పడతాయని జాయింట్స్ పెయింట్స్, కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయని దీనికి సింటమాటిక్ చికిత్స మాత్రమే ఉంటుందని సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, డెమో సంపత్‌రావు, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, నరసింహారావు, సాంబయ్య, మానిటరింగ్ సూపర్‌వైజర్ సురేష్‌బాబు, హెల్త్ ఎడ్యూకేషన్ అరుణ, సూపర్‌వైజర్ దేవేందర్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ములుగు ఇన్‌చార్జి నాగజ్యోతి పెళ్లి రోజు వేడుకలు




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి జగదీష్‌ల పెళ్ళి రోజు వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, దుర్గం రమణయ్య, ఎండి ఖాజా పాషా, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలో బీజేపి పార్టీ నూతన కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం శుక్రవారం బీజేపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో 46 మందితో బీజేపి మండల నూతన కమిటీ ఎన్నుకోగా బీజేపి మండల అద్యక్షునిగా పుప్పాల వేణుకుమార్ ఎన్నికకాగా, పార్టీ ఉపాధ్యక్షులుగా వాసుదేవరెడ్డి, రంజిత్‌కుమార్, ఉపేందర్, వనేష్, ప్రధాన కార్యదర్శులుగా రంజిత్ యాదవ్, సోమేశ్వర్, కార్యదర్శులుగా చందర్ నాయక్, వసంత్, సరిత, స్వరూప, కోశాధికారిగా వాణి, 24 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# ఎన్ఎస్‌యుఎస్ ఉమేష్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల సమక్షంలో ఎన్ఎస్‌యూఐ మండల అద్యక్షులు కొంగరి ఉమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, టీపీసీసీ మెంబర్ డా. లక్ష్మి నారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు రాపాక సత్యనారాయణ, నాయకులు జాకీర్, రామచంద్రునాయక్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం కొట్లాడిన పార్టీ బిజెపి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రైతుల కోసం కొట్లాడిన పార్టీ బీజేపి అని బీజేపి జిల్లా అద్యక్షుడు సౌడ రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో మండల బీజేపి అధ్యక్షుడు బస్వ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సౌడ రమేష్ మాట్లాడుతూ రైతుల కోసం కొట్లాడిన పార్టీ బీజేపి అన్నారు. బీజేపి నాయకులందరు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, బీజేపి గెలుపుకై పోరాటం చేయాలన్నారు. ఈనెల 19న జనగామ జిల్లా కేంద్రంలో జరుగనున్న తిరంగా యాత్రలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంమోహన్‌రెడ్డి, రమేష్, ఎల్లయ్య, సృజన్, నవీన్, నరసింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డిలు హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం నుండి మంజూరైన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ర్యకల కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, డిప్యూటీ ఎమ్మార్వో కౌశిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులు పుష్కర స్నానాలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతిని-ధి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి చందుపట్ల కీర్తిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాళేశ్వరం త్రివేణి సంగమంలో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కరాలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు మనోజ్, కాళేశ్వరం బీజేపీ నాయకులు శ్రీకాంత్, కిషన్, మహాముత్తారం మండల అధ్యక్షులు పూర్ణ చందర్, మలహర్ రావు మండల అధ్యక్షులు బండా శ్రీకాంత్, కాటారం మండల అధ్యక్షులు పాగే ఇంచార్జ్, కాటారం మండల ఉపాధ్యక్షులు గోగుల రాజేష్, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, ఆకుల శ్రీధర్, సంపత్, స్వామి యాదవ్, ఐలయ్య యాదవ్, కొొక్కు రాకేష్,నితిన్, వంశీ మరియు బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రేగొండ :** మండలం లోని పోచంపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించామని ఆ గ్రామ ఇంచార్జి లు బండారి దేవేందర్, మైస బిక్షపతి తెలిపారు. అధ్యక్షులుగా కట్ల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇండ్ల మొగిలి, మార్క నరేష్, ప్రధానకార్యదర్శి రాసమల్ల వెంకట్, కేతిరి రమణారెడ్డి, కార్యదర్శి మడికంటి నర్సయ్య, కోశాధికారి: కట్ల అన్నారెడ్డి, గౌరవ అధ్యక్షుడు: గంగుల వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు: కడారి అమరేందర్, ఉపాధ్యక్షుడు: బండి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి: రాస వసంత్, రేణుకుంట్ల ప్రభాకర్, ఎస్సీ సెల్, బిసి సెల్, మహిళా, కిసాన్ సెల్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనతో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అదేశాలతో మేరకు పోచంపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటిలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే భాద్యత ప్రతి కార్యకర్తకు ఉందని, ఇందులో గ్రామ కమిటీ ముఖ్య పాత్ర వహించాలని అన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టికి స్వాగతం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. డీసీసీ అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, అయిత ప్రకాష్ రెడ్డి, పిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, మహేందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 2వ రోజు అన్నదానం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల భక్తుల కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని శుక్రవారం భూపాలపల్లి సిఐ నరేష్ గౌడ్ సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి,భూపాలపల్లి ఎస్సై జి.రమేష్ హాజరై భక్తులతో కలిసి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారితో భోజనం చేశారు. నాయకులు తోట సంతోష్, రంజిత్, ఎస్ఓ టు జిఎం మారుతి రావు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమ తీరంలో ఆధ్యాత్మిక శోభ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా శుక్రవారం త్రివేణి సంగమ తీరానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుండే భారీగా తరలి వచ్చిన భక్తులు సరస్వతి ఘాట్ చేరుకొని త్రివేణి సంగమ తీరంలో పుష్కర పుణ్యస్నానాలు ఆచరించారు. నదీ తీరంలో భక్తుల పుణ్యస్నానాలతో పాటు సంకల్పాలు, వాయినాలు, సైకత లింగ పూజలు, నదిలో దీపాలు వెలిగించిన భక్తగణంతో తీర ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.




## చిట్యాల హైస్కూల్‌లో బడిబాట

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల ప్రభుత్వ హైస్కూల్లో టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బడిబాట,ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా చిట్యాలలో శుక్రవారం పేరెంట్, టీచర్స్ సమావేశం జరగగా, ఎంఈ ఓ కోడే పాక రఘుపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అందరూ విద్యావంతులైనప్పుడే సమ సమాజం బాగుంటుందన్నారు. ప్రభుత్వ విద్యా సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకొని ప్రతి పౌరుడు అభివృద్ధి పథంలో కొనసాగాలని కోరారు. 15 సంవత్సరాలు పైబడిన పిల్లలు సైతం ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, మహిళా సంఘం నాయకురాళ్లు,, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి,మరియు వివో చందర్, కోమల ఉపాధ్యాయులు బండారి సదయ్య, గోపగాని భాస్కర్, బొమ్మ.రాజమౌళి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వల్ల రైతుల కల్లాల వద్దే ధాన్యం!

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్ల రైతులు పండించిన ధాన్యం కల్లాల వద్దనే నిల్వ ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హిమ్మత్‌నగర్, సూరారం,తీగారం, తిమ్మంపేట గ్రామాలలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్ల నిర్లక్ష్య ధోరణి వల్ల పండించిన పంట కల్లాల వద్దనే నిల్వ ఉంటుందన్నారు. వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, మండల కమిటి సభ్యులు నీరటి కొమురయ్య, కుమార్, ప్రభాకర్, సోమయ్య, కుమార్, శ్రీను, భాస్కర్, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

### వ్యవసాయ విస్తరణఅధికారి కళ్యాణ్

**ప్రజాపక్షం/గణపురం:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుంది. చేల్పూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్ అన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటటువంటి ప్రభుత్వ రాయితీలు అయినటువంటి పంటల బీమా, పిఎం కిసాన్ వంటి పథకాలు వర్తించబడుతాయి. కావున పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు శనివారం రోజున ఉదయం 8:30 వరకు గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ వద్ద మీ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 అంకెల ఐడిని పొంది భద్రపరచుకోవాలన్నారు. ఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుట కొరకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకి అనుసంధా నించబడినటువంటి (లింక్ అయినా)మొబైల్ ను వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి రైతు స్వయంగా తీసుకొని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐకేఎంఎస్ నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం కాంటా పెట్టడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, రైతులకు కనీసం ధైర్యం చెప్పేవారు లేరన్నారు. వరికుప్పలకు కాపలా కాస్తూ రైతులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలను తెప్పించి కాంటా పెట్టిన వెంటనే ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు అశోద భాస్కర్, నాయకులు వల్లపు శ్రీకాంత్, వల్లపు సాయిలు, బొల్లం యాకయ్య, ఐలయ్య, వెంకన్న, నాగయ్య, సతీశ్, సుధాకర్, బుచ్చయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వెంటనే తరలించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నెలల తరబడి కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్‌మేట్ల విహారయాత్ర



**ప్రజాపక్షం/నెక్కొండ:** 1993–94 నెక్కొండ లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిసికట్టుగా ప్రతి వార్షికోత్సవానికి ఒక విహారయాత్రను విజయవంతంగా చేస్తున్నారు. విహారయాత్రఇప్పటికీ కూడా 32సంవత్సరాల నుండి అందరూ స్నేహితులు కలిసికట్టుగా విహారయాత్రలు, వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు.ఒక్కొక్కసారి ఫ్యామిలీలతో కూడా విహారయాత్ర చేస్తున్నారు. గత సంవత్సరము తిరుపతి, అరుణాచలం, విహారయాత్ర కూడా చేశారు. ఈ సంవత్సరం ఢిల్లీ సిమ్లా కులు మనాలిఅమృత్సర్, అగ్రా, విహారయాత్ర ముగించుకున్నారు. విహారయాత్రలో పూర్వ విద్యార్థులు మంగార సత్యనారాయణ (సత్యం), ఇనుగాల రాజేందర్ రెడ్డి, సుమంగళి ఫంక్షన్ హాల్ ఓనర్ కుమార్, మహేందర్, ప్రశాంత్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ నియంత్రణకు కృషి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** డెంగ్యూ నియంత్రణపై చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఎంజీఎం నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ కళాశాల నుండి ఐఎంఏ హాల్ వరకు డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించి, ఎంజీఎం జంక్షన్ ప్రధాన కూడలిలో ప్ల కార్డ్ లతో మానవహారం నిర్వహించారు. ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో జరిగిన సమావేశంలో డాక్టర్ సాంబశివరావు, గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన ప్రజారోగ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడారు.డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆచార్య పతి, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్విని, జిల్లా మలేరియా అధికారి రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సదానందం, రాజశేఖర్, నర్సమ్మ, మధుకర్, నర్సింగ్ కళాశాల ట్యూటర్ స్వర్ణలత, సిసి నాగరాజు, తదితరులున్నారు.

# తల్లిదండ్రుల వద్దకే ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**తల్లిదండ్రుల సమావేశంలో కూనూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన గ్రామంలోని వ్యవసాయ భూముల వద్ద ఉన్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా హెచ్ఎం పర్వాజ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిరాజుద్దీన్, శ్రీనివాస్, భీమ్‌రావ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కెటికె 1 ఇంక్లైన్లో అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా లోని కేటీకే వన్ ఇంక్లైన్లో ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్లో బ్రాంచ్ కార్యదర్శి రమేష్ కార్మిక సమస్యలను అడిగి తెలుసుకుని గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. కేటీకే1లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈనెల 20న జరగవలసిన సార్వత్రిక సమ్మె వాయిదా పడిందని సమ్మె గురించి కార్మికులకు వివరించారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గంగసర్రపు శ్రీనివాస్, గురిజ పెల్లి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ పిట్ అహ్మద్ ఖాన్, రిలే షిఫ్ట్ ఇన్చార్జెస్ సాంబశివ రావు, భూక్యా దేవ, శ్రీనివాస్, వసంత్, టెంపుల్ కమిటీ, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటి, బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమయపాలన వారి ఇష్టమేనా!?

## వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతుంది?



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయంలో ఏం జరుగుతుందన్న సందేహాలు, ఆరో పణలు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వ్యక్తమవుతున్నా యి. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న వారిలో కొందరు తమ ఇష్టానికి వ్యవహరిస్తూ సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.అవసరాల రీత్యా కార్యాలయానికి చేరుకునే వారు నిర్వాహకుల రాక కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ విషయానికి వస్తే మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలవారీగా అనేకులు తమ అవసరాలు రీత్యా ఆ కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారు. ఈ సందర్భంగా ఇదే అదునుగా తీసుకున్న దళారీ వ్యవస్థ అభం శుభం తెలియని గ్రామీణ ప్రాంతాల ప్రజల్ని ఆకర్షిస్తున్నారు. నమ్మబలికిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఒకవేళ ఇంటి డాక్యుమెంట్స్, ప్లాట్ ఆధారాలు సబ్మిషన్ చేసేటప్పుడు ఆధారాలు మరెవరి అయినా పర్వాలేదు. రిజిస్ట్రేషన్ ఇట్టే జరిగిపోతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తతంగం పూర్తిగా నిర్వహించి సాయంత్రం సమయానికి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా మధ్య దళారీలు కష్టపడి ఇతరులను మోసగించి వసూలు చేసిన ధనధాన్యాలను పంచుకొని వెళతారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్క రోజుకి ఎన్ని రకాల రిజిస్ట్రేషన్ చేస్తున్నారు? ఎలాంటి రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.? ఒక రిజిస్ట్రేషన్ పై ఎంత వసూలు చేస్తున్నారు.? ఇందులో ఎవరెవరి ప్రమేయం కలిగి ఉంటుంది.? అన్న విషయాలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# త్వరితగతిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయండి

## బల్దియా కమిషనర్ డా॥ అశ్విని తానాజీ వాకడే



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** త్వరితగతిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన, ఎంపిక ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని అనంతరం బ్యాంకు లకు లోన్ పరిశీలన నిమిత్తం పంపించడం జరుగుతుందని అట్టి పరిశీలన తదుపరి కమిటీ ఆధ్వర్యంలో సెలక్షన్ లిస్ట్ తయారు చేసి అట్టి జాబితాను కలెక్టర్ కు మంజూరు కోసం పంపించడం జరుగుతుందని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సూచించిన గడువు లోగా పంపాలని అన్నారు. బల్దియా పరిధి 66 డివిజన్ ల నుండి ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ కార్పొరేషన్ లకు సంబంధించి 36 వేల దరఖాస్తులు రావడం జరిగిందని, ఇందులో 30 వేల దరఖాస్తు ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, మిగతా దరఖాస్తుల ను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. అదనపు కమిషనర్ జోనా నోడల్ అధికారులు ఆలివేలు, రాజేశ్వర్, ఎల్‌డి ఏం.రాజు, డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె జులై 9కి వాయిదా

## వరంగల్ శివానగర్ తమ్మెర పోతన భవన్‌లో సమావేశం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్. ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి పాశం రవి బిఆర్టియు జిల్లా నాయకుడు యాకూబ్, ఏఐసిసీటీయూ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మే 20వ తారీఖున జరగావలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు ప్రత్యేక పరిస్థితుల అనుగుణంగా 2025 జూలై 9 కి తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది అన్నారు. మే 20న స్థానిక యూనియన్లలో కంటిన్యూషన్ గా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి సమ్మె నోటీసులు ఇచ్చి 13 మండలాల్లో విస్తారంగా కార్మికుల్లోకి మే 20న సార్వత్రిక సమ్మె గురించి ప్రచారం చేయడం జరిగింది అన్నారు. ఇంకా ఎక్కువ ప్రచారం చేయడం కోసం సమయం దొరికినందున కింది వరకు కార్మికులు కింది స్థాయి వరకు కార్మికుల్లోకి పోయి బిజెపి ప్రభుత్వం యొక్క కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 29 కార్మిక చట్టాలను రక్షించుకునే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే విధంగా పోరాటాన్ని ముమ్మరం చేస్తామని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు విలేకరుల సమావేశంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమ్మె వాయిదాను కార్మికులందరూ అన్యత భావించకుండా ఇంకా ఎక్కువ కసితో చట్టాలను రక్షించుకోవడం కోసం పని చేయాలని, 2025 జూలై 9న సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం.సాగర్ గార్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. యాకూబ్, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం** సరస్వతీ పుష్కరాల నేపద్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి వస్తున్న సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. శుక్రవారం దేవాలయంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ మార్గనిర్దేశం చేశారు. భక్తులతో మర్యాదగా వివరించాలని, ఓపిగ్గా విధులు నిర్వహించాలని, తొక్కిసలాట జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

# 2వ రోజు కొనసాగుతున్న పుష్కర స్నానాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాలేశ్వరం** దక్షిణ కాశీగా పేరుగాంచిన కాలేశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా శుక్రవారం ఘాట్లు భక్తులతో కిటకిటలాడాయి. 12 రోజులు నిర్వహించే పుష్కరాల కార్యక్రమంలో రెండవ రోజులో భాగంగా ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో పుష్కర స్నానాలకు సరస్వతి ఘాట్ చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ నిర్వహిస్తున్న ఈ సరస్వతి పుష్కరాల్లో పుష్కర స్నానానికి ఎంతో పవిత్రత కలిగిన ఈ సందర్భాన్ని భక్తులు ఆధ్యాత్మికంగా జరుపుకున్నారు. భక్తుల రాకతో ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక చైతన్యం కనిపించింది. అధికారులు భక్తులకు మార్గనిర్దేశనం చేస్తూ, పుష్కర స్నానంతో పాటు భక్తులు నదీ తీరాల్లో హారతులు సమర్పిస్తూ, దానం చేస్తూ తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. పుష్కరాల వేడుకలు ఇంకా 10 రోజులు కొనసాగనున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# పనులు వేగవంతం

## జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పట్టణం కేంద్రంలోని హన్మకొండ బైపాస్ రోడ్డునందు స్వాగత తోరణం ఏర్పా టు పనులను, హైధరాబాద్ రోడ్డు, పెంబర్తి బై పాస్‌లో జంక్షన్ అభివృద్ధి పనులను, అదేవిధంగా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ ఆయా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలపై ఆరా తీసి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్ పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/ హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు కందర్ప ఆద్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లితండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే విద్యాభోదన చేయడంతో పాటు విశాలమైన ప్లేగ్రౌండ్ ఉచితంగా దుస్తులు మద్యాహ్నాం భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉంటాయని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసేది ప్రభుత్వ ఉపాద్యాయులేనని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ బడి బాట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాద్యాయులు, గంగారం, సిఆర్‌పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై రెవెన్యూ సిబ్బందికి అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకువచ్చిన భూ భారతి పై రెవెన్యూ సిబ్బందికి మెదక్ ఆర్డీఓ రమాదేవి అవగాహన కల్పించారు. ఈ మేరకు నిజాంపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్నీ ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 2న భూ భారతికి సంబంధించి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. భూమిలకు సంబంధించిన సమస్యల పై సంబంధిత ధ్రువ పత్రాలను జోడించి దరఖాస్తు ఫామ్ తో కలిపి అధికారులకు అందివాలన్నారు. భూ భారతి లో దరఖాస్తు చేసుకున్న సమస్యలను విచారించి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. సత్వర సమస్యల పరిష్కారం కోసం భూ భారతి నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యడం జరిగిందన్నారు. అలాగే అకాల వర్షాల దృశ్య కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అరబోసిన రైతులు టార్పాలిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేగవంతగా కొనుగోలు జరపాలని ఇంచార్జులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యుటీ తహసీల్దార్ రమ్యశ్రీ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రీతీ, ఇమాద్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** జూన్ 9న దేశావ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని శ్రామిక వర్గాల పోరాట స్ఫూర్తిని ఎలుగెత్తి చాటుదామని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర సూరి పిలుపునిచ్చారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో జూన్ 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చిర సూరి మాట్లాడుతూ, గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మిక, కర్షకుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచిన ప్రభుత్వాలు శ్రామికులకు తగిన వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక పరమైన అవస్థలను ఎదుర్కొంటూ, దుర్భరమైన జీవితాలను గడపాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ, ఉపాధి, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక, కర్షక లోకానికి ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అందించాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, పనిగంటల పెంపుదలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జూన్ 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు మైదంపాణి, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) మరియు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ) జిల్లా నాయకులు సాబిరికానీ మోహన్, ఐరన్ అండ్ హార్డ్ వేర్ కార్మికులు కుమారస్వామి, చందు ,నరసింహస్వామి, రాములు, ప్రకాష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వము షెడ్యూల్ట్ కులముల అభివృద్ధి శాఖ తరపున షేడ్యుల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు బెస్ట్ అవేలబుల్ పథకం క్రింద ఆసక్తి కలిగిన పాఠశాలల నుండి దరఖాస్తులను ఉపసంచాలకులు ( షె.కు. ఆ.శా) సంగారెడ్డి వారు ఆహ్వానిస్తున్నారు. ఈ పాఠశాల యందు రెసిడెన్సియల్ సౌకర్యం ఉన్నట్లయితే వారికి రెసిడెన్సియల్ విద్యార్థులను కేటాయించి ప్రతి విద్యార్థికి విద్యా బోదన , వసతి,భోజనం ఏర్పాటు నిమిత్తం ,పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ,యూనిఫారం తదితర సరఫరా చేయవలసి ఉంటుందని తెలిపారు.

ప్రతి విద్యార్థికి రూ.42000/వరకు ఇవ్వబడునని హస్టల్ వసతి లేని పాఠశాలలకు డే స్కాలర్ లను కేటాయించి వారికి విద్యాభోదన ,బోదన సామగ్రి తోపాటు యూనిఫాం మొదలగు వాటి నిమిత్తం పాఠశాల డే స్కాలర్ ఫీజు 1 వతరగతి నుండి 5 వ వరకు రూ. 25వేలు వరకు ,6వ తరగతి నుండి 10వరకు రూ. 28వేలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగి పై అర్హతలు కలిగి ఉన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుండి దరకాస్తులను ఆహ్వానిస్తున్నామని వివరములను తెలపవలసిన దరఖాస్తు ఫారములు జిల్లా షెడ్యూల్ట్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు లభిస్తాయి.

పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి కార్యాలయం సంగారెడ్డి నందు అందజేయవలసిందిగా వీరు కోరుతున్నారు. ఇతర వివరములకు జిల్లా షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అదికారి కార్యాలయం సంగారెడ్డి నందు సంప్రదించవలసి ఫోన్ నెంబర్ 8328508067 పోన్ చేయగలరని ఉపసచాలకులు ( షె.కు. ఆ.శా) సంగారెడ్డి జిల్లా వారు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది.వివరాల్లోకి వెళితే సిద్దిపేట పట్టణానికి చెందిన కనకాచారి రత్నమాల భార్యభర్తలు కలిసి ద్విచక్ర వాహనం పై చేర్యాలకు బంధువుల పెళ్లిలో పాల్గొనడానికి వెళుతుండగా వీరి ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపున కారు ఢీ కొట్టి ఆపకుండా వెళ్ళిపోయింది.దాంతో



వారిద్దరు కింద పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్‌లు చేరుకొని వారికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేర్పించారు.కాగా కనకచారికి చేయి విరగగా రత్నమాలకు కాలు విరిగింది.

## 24 బార్లకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జి.హెచ్. ఎం.సి పరిధిలో వ్యాప్తంగా మూత పడిన/ రెన్యువల్ కాని డిపంక్ట్ బార్ల స్థానంలో (24) బార్ల కు ఎలాక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా వారు దరఖాస్తు చేసుకొనుటకు కమీషనర్ ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ కమీషనర్ సి. హరికిషన్ వారు నోటీపికేషన్ జారీ చేశారు. మెదక్ డివిజన్ లోని సంగారెడ్డి జిల్లాలో జిహెచ్‌ఎంసి పరిదిలోని పటాన్చెరు ,రామచంద్రపురం, జిహెచ్‌ఎంసి వార్డుల పరిధిలో ఆసక్తి అభ్యర్థులు బార్లు ఏర్పాటు చేసుకోవచ్చునని వీరు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆపీసు వేళలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు 06.06.2025 వరకు అన్ని పనిదినలాలలో డిప్యూటీ కమీషనర్ కార్యాలయం సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ ,కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ నందు సమర్పించవచ్చునని తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు సింపుల్ ఆప్లికేషన్ ఫామ్, మూడు ఫోటోలు ,లక్ష రూపాయల చాలాన్,/డీడీ / నానరిండబుల్ (తిరిగివ్వబడని , ఆదార్ కార్డు, /పాన్ కార్డ్ జిరాక్స్ ప్రతిని జతపరిచి తేది 06.06.2025 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించవచ్చునని వీరు తెలిపారు. లాటరీ సిహరికిషణ్ ఎక్సైజ్ కమీషనర్ సమక్షంలో తేది 13.06.2025 నాడు డ్రా తీయడం జరుగుతుందని డ్రా ప్రదేశం తదుపరి తెలియజేయడం జరుగుతుందని ఎక్సైజ్ కమీషన్ సిహరికిషన్ తెలిపారు.మిగిత వివరాలకు సంప్రదించవలసిన సెల్ నెంబర్ ఎస్.నవీనచంద్ర డిపిఈఓ సంగారెడ్డి 8712658904,పరమేశ్వర్ గౌడ్ ఎస్‌హెచ్‌ఓ పటాన్ చెరు 8712658913 లను సంప్రదించగలరు

## ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తనా అభివృద్ధి మరియు విద్యార్థుల పూర్తి శ్రేయస్సుకు శ్రమిస్తూ... విద్యార్థులను ఉత్తమంగా తీర్చి దిద్దుతున్నా ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, వారి ఉపాధ్యాయ బృదం మరియు మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖ ఉపాధ్యాయ బృదంను ధూల్మిట్ట గ్రామ ప్రముఖులు, విశ్రాంతి ఉపాధ్యాయులు సుధాకర్‌శర్మ, స్వర్గం లక్ష్మ య్య, తాజా మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్ రెడ్డితో పాటుగా గ్రామస్తులు అభినందించారు. శనివారం ధూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో గ్రామస్తుల సమక్షంలో పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేషం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాన్యమైన విధ్యను అందించడంలో ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రవేట్, కార్పోరేట్ విధ్యాస్థంలను మించిన ముందున్నారని వారు అన్నారు. 2024 నుండి 2025 విద్యా సంవత్సరంలో పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటుగా సిద్దిపేట జిల్లాలో పాఠశాలను మూడవ స్థానంలో ఉన్నందుకు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చక్కని ప్రతిభను కనబరిచిన వైష్ణవి, నిహారిక, రిషివర్ధన్‌లను విశ్రాంతి ఉపాధ్యాయులు సుధాకర్‌శర్మ, స్వర్గం లక్ష్మ య్య, తాజామాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికావేణు గోపాల్ రెడ్డి, గ్రామస్తులు అభినందించారు. ఈసందర్భంగా రాబోవు 2025 నుండి 2026వ విద్యా సంవత్సరంలో మరింత విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రుల సహకారం అందిచాలని ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, వారి ఉపాధ్యాయ బృదం మరియు మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖ ఉపాధ్యాయ బృదం కోరారు. అంతకు ముందు బడిబాట కార్యక్రమంను ధూల్మిట్ట మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖ ఉపాధ్యాయ బృదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిసి చైర్మన్ నాచగోని పావనిలక్ష్మీ కిష్టయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శి సిద్దేశ్వర్, డిడిఎఫ్ సభ్యులు రాజు, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## సర్వజన మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సర్వజన మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజన మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి చిన్న సమస్యకు పోలీస్ స్టేషన్, కోర్టు పరిష్కారం మార్గం కాదన్నారు. మీ సమస్యలు మీ ప్రమేయంతో, మీ నిర్ణయంతో పరిష్కరించుకోవడానికి ఈ మధ్య వర్తితవ కేంద్రం చాలా సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి ఎస్ఐ నరేష్, మధ్యవర్తులు బి శంకరయ్య, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దులు మృతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిలివేరు శ్రీను ఎద్దులు పిడుగుపాటుతో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు శ్రీను కథనం ప్రకారం తన ఎద్దులను మేత మేపేందుకు తీసుకెళ్లడంతో ఒకే సారి పిడుగు పాటు పడి రెండు ఎద్దులు మృతి చెందాయని చెప్పారు. వాటి విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని బాధితుడు చెప్పారు.

## సినియర్ కాంగ్రెస్ నాయకుడు వెంకన్నను పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబద్ జిల్లా గూడూరు మండలం కెశ్వ తండాలోని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వెంకన్న ఆకస్మికంగా మృతి చెందగా శుక్రవారం ఈ విషయం తెలుసుకున్న గూడూరు మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఆయనతో పాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న హెచ్ శివ వాంకుడోత్ బాలు వాంకుడోత్ దేవా చందు కిషన్ నాయక్ శ్రీను దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శక వేగాన్ని పెంచేందుకు చర్యలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత సమర్థత వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి దరఖాస్తుల ప్రక్రియ విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూ భారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తి చేయాలని అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూ భారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని , దానికి అనుగుణంగా భూ సంబందిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూ సంబందిత సర్టిఫికెట్లు ,రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ విదానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ భారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూ భారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే వాటికి సంబందించి నోటీసులు జారీ చేయడం ఏడు రోజులలోపే పూర్తి స్థాయిల క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ ఏడు రోజులలో పారదర్శకంగాసమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూ భారతి చట్టం అమలులో ఏదైన అలసత్వం ఉండకూడదని , పటిష్టంగా అమలు చేయాలని కలక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమణలు దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలన్నారు. భూభారతి పథకం ద్వారా భూ సంబందిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్, అశోక్, ఇతర రెవెన్యూ అధికారులు సర్వేయర్లు ,డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## మాకు హస్టల్ వసతి కల్పించండి సారూ... విద్యార్థులు ఆవేదన



**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడు మండలంలోని హస్టల భవనం శిథిలాలత మారడంతో గత రెండు సంవత్సరాలుగా తెచ్చుకోలేదు మోడల్ పాఠశాలలో చదివే విద్యార్థులు దాదాపు 100 నుండి 200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రేగోడు బిసి హస్టల్ భవనం శిథిలాలతగా మారిందని అధికారులు తాళం వేశారు హస్టల్ లో ఉన్న విద్యార్థులను గత ఏడాది తాత్కాలికంగా పెద్ద శంకరం పేటకు మార్చేశారు ఈసారి కూడా హస్టల్ భవనం పనులు ప్రారంభించక పోవడంతో రేగోడు బిసి హస్టల్ ఉన్నట్ల లేదా తొలగించారా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి రేగోడు బిసి హస్టల్ మండలలోని ఆయాగ్రామాలు తాండాల నుంచి రేగోడు మోడల్ పాఠశాల ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు వసతి పోందేవారు అన్ని అన్నారు హస్టల్ భవనం ప్రమాదంగా మారిందని విద్యార్థులను పెద్ద శంకరాపేటకు మార్చడంతో విద్యార్థులు తల్లి దండ్రులు అంటున్నారు హస్టల్ భవనం పూర్తయ్యేవరకు అధ్యభవనంలో లేదా రేగోడు పాఠశాల అదనపు గదులలో నిర్వహించాలని విద్యార్థులు తల్లి దండ్రులు కొరుతున్నారు ఈ విషయమై ఇన్చార్జి వార్డెన్ ప్రశ్నించగా హస్టల్ భవనం ప్రమాదకరంగా మారిందని విద్యార్థుల పెద్ద శంకరా పేటకు తరలించామని తెలిపారు ప్రస్తుతం సిథిలంగా మారిన భవనాన్నికూల్చేసి నూతన భవనం ఏర్పాటు చేస్తే యధావిధిగా హస్టల్ కొనగుతుందని అన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలోని శ్రీదత్తాత్రేయమహాస్వామి, శ్రీషిరిడిసాయి బాబా ఆలయాల్లో జూన్ 5న నిర్వహించే విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు శ్రీగురుపీఠం ఛైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, గౌరవ సభ్యులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో ఆహ్వానపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ హనుమంతు, సాయికిరణ్, న్యాయవాదులు రాజేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హబీబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమంపై పలు సూచనలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏపీఎం పెంటా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉల్లాస్ నవ భారత్ సాక్షరతా అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యవకాశం కోల్పోయిన 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యలకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక, డిజిటల్ అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత, నిరంతర విద్య, వృత్తి విద్యా నైపుణ్యాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అందుకుగాను 15 సంవత్సరాల పైబడిన వారిని గ్రామాల్లో సర్వే చేసి గుర్తించాలని అన్నారు. ఉల్లాస నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, సీఆర్పీలు, సీసీలు శోభారాణి, విజయలక్ష్మి, వివో లు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి డబ్బులు కట్టలేదని ఇంటికి తాళం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** చిట్టి వ్యాపారం చేసే యజమాని దౌర్జన్యం ఓ వ్యక్తి రెండు నెలల చిట్టి డబ్బులు కట్టలేదని చిట్టి యజమాని ఏకంగా చిట్టి డబ్బులు కట్టని వ్యక్తి యొక్క ఇంటికి తాళం వేయడంతో దిగులుతో ఆ కుటుంబీకులు ఇంటిముందు నిలబడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసముంటున్న శ్రీనివాస్ అనే వ్యక్తి రైస్ మిల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు అయితే అంతారం అశోక్ గౌడ్ అనే వ్యక్తి చిట్టీలు వేసే వ్యాపారం చేస్తున్నాడు శ్రీనివాస్ రెండు నెలల నుంచి చిట్టి డబ్బులు ఇవ్వడం లేదని, దౌర్జన్యంతో అశోక్ గౌడ్, శ్రీనివాస్, యొక్క నివాసగృహానికి శుక్రవారం సాయంత్రం కుటుంబీకులను బయటకు పంపి ఇంటికి తాళం వేశాడు. దీంతో శ్రీనివాస్ భార్య కుమారుడు ఏమి చేయాలో తెలియక ఇంటి బయట దిగులుతో నిలబడ్డారు. చిట్టి వేసే వ్యాపారు లు ముందు బుజ్జ గుంపులు చేస్తూ చిట్టీలు వేయించుకుంటున్నారని, చిట్టి డబ్బులు కట్టడం ఆలస్యం అయితే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## అధికారులు సమ్వయ లోపం రైతులకు శాపం




**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండలంలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో అధికారులు జాబితా వల్ల రైతూలకు శాపంగా మారింది ప్రభుత్వం రైతూలకు మద్దతు దర జొన్నలు కొనుగోలు చేస్తున్నారు మార్కెట్ ద్వారా కొనుగోలు చేయుటకు అధికారులు ప్రారంభించారు రేగోడు తో పాటు అర్ ఇటిక్యాల క్లస్టర్ రైతూలకు ఈ కేంద్రం ద్వారా కొనుగోలు చేయుటకు టి.లింగంపల్లి గజవాడ క్లస్టర్ రైతూలకు ఆయా పరిధిలోని జొన్నలు కొనుగోలు కేంద్రం సబ్సిటాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తామన్న అధికారులు పమన్వయ లో పంతో రైతూలకు ఇబ్బందిగా మారింది సబ్ సెంటర్ ఏర్పాటు చేయక పోగా రైతులు పండించిన జొన్నలు ఎక్కడ అమ్ముకోవాలో తెలియక ఆందోళన చెందోళన చెందుతున్నారు. గజవాడ టి.లింగంపల్లిలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చైర్మన్ రాజు గజవాడ టి.లింగంపల్లిలో క్లస్టర్లలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుమని పిఎస్సీఎస్ చైర్మన్ రాజు యాదవ్ అన్నారు రేగోడు లో జొన్నల కొనుగోలు కేంద్రం కొనసాగుతుందని గజవాడ టి.లింగంపల్లిలో సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు.

## మూల నక్షత్ర విశేష పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర ఘనంగా నిర్వహించారు. కాగా మూలా నక్షత్ర మహోత్సవం సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి..ఆర్డీవో రమాదేవి

ప్రజాపక్షం/రామాయంపేట, వరి దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామాయంపేట మండలంలోని మహదేవ రైస్‌మిల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ నిల్వ ఉన్న లారీలను తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. అనంతరం దర్మారం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి నిల్వ ఉన్న దాన్యం ఎందుకు తరలించలేదని అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత కారణంగా నిల్వ ఉన్నాయని తెలుసుకున్న ఆర్డీవో ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ రజనికుమారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై అవగాహన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంఈఓ బుచ్యానాయక్ అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో ఉల్లాస్ ప్రోగ్రాంపై మండలంలోని వీఏఓ, సీసీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఏపీఎంలకు ఎంఈఓ బుచ్యానాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉల్లాస్ ( అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లర్నింగ్ ఫర్ సొసైటి) యొక్క ఆవశ్యకతను వివరించారు. 15 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలిపామన్నారు. నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## పదవ తరగతిలో 95శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో శివ్వంపేట మండలంలో 95శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బుచ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాంబండ, రత్నాపూర్, పెద్దగొట్టిముక్ల గ్రామాల పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని పేర్కొన్నారు. గోమారంకు చెందిన కె.రక్షిత 550తో మండల టాపర్‌గా నిలువగా పెద్దగొట్టిముక్ల పాఠశాలకు చెందిన కె.శ్రీవల్లి 545 మార్కులతో ద్వితియస్థానంలో నిలిచారు.

# రౌడీషీటర్లు పరివర్తన చెందకపోతే పిడి యాక్ట్‌లను అమలు చేస్తాం

### రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగుతుంది

### కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొత్తపల్లి** : గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్‌లను అమలు చేసి సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం సిఐ నిరంజన్‌రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరూ ముందు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుంచి ఎలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండడమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డులనుంచి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారకపోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. హిస్టరీ షీటర్లు మారకపోయినట్లయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది



శుభకార్యాలకు సైతం ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీషీటర్లపై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీసు శాఖ సిద్దంగా ఉందని, ప్రజలు ఇదే విధంగా తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటుగా 25 మంది హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమ నిర్మాణానికి కార్యాచరణ

### జులై నెలలో భారీ బిసి బహిరంగ సభకు రూపకల్పన

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు

**ప్రజాపక్షం/కరీంనగర్‌:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1990లో ఆర్.కృష్ణయ్య నాయకత్వాన బిసి ఉద్యమం ప్రారంభమై 35 సంవత్సరాలు పూర్తి చేసుకుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు తెలిపారు. నాడు ఎస్సారార్ కళాశాల వేదికగా ప్రస్తుత రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో బిసి ఉద్యమాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో అన్ని మండ లాల్లో బిసి ఉద్యమాన్ని నిర్మించి ఎప్పటికప్పుడు బిసి సమస్యలపై అటు ప్రభుత్వాన్ని ఇటు అధికారులను నిలదీసి సమస్యలను పరిష్కరించే దిశగా బిసి ఉద్యమం పనిచేసిందన్నారు. నేటికి 35 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా జులై నెలలో ఉమ్మడి జిల్లాలోని బిసి కుల సంఘాలు, ఉద్యమ నాయకులను కలుపునుకి బీసిల భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సంసిద్ధమవుతునట్లు పేర్కొన్నారు. ఈ సభకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ హోదాలలో ఉన్న బిసి నాయకులందరినీ ఆహ్వానిస్తామని తెలిపారు. త్వరలోనే ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. మలిదశ బిసి ఉద్యమాన్ని నిర్మించించేందుకు కార్యచరణ చేపడతా మన్నారు. బిసిల సమస్యలపై అలుగుపెరగని పోరాటం చేస్తున్న బిసి సంఘాన్ని బలోపేతం చేస్తామని, బిసి నాయకులందరూ మద్దతు ప్రకటించి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

# ఉగ్రవాదులను వెంటనే గుర్తించాలి



బిజెపి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/రామడుగు** : నరేంద్రమోదీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేసిన మండల కేంద్రా నికి చెందిన ఎండి ముజాహిద్ అనే వ్యక్తిపై బిజెపి మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మా ట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని, భారత ప్రధాని నరేంద్ర మోదీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టి మూడు రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు దేశ ప్రధాని జైలుకు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పెడితే ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. పాకిస్తాన్‌లో ఉన్నటువంటి అదైల్ జైల్ ఈ వ్యక్తికి ఎలా తెలుసని ప్రశ్నించారు. ఆ వ్యక్తికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతోంద న్నారు. వెంటనే సదరు వ్యక్తిని కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టి ఉగ్రవాదులతో ఉన్న సంబంధాలు బయ టపెట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పూరెళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కారుపాకల అంజిబాబు, జాతరగొండ ఐలయ్య, మండల కార్యదర్శి కడారి స్వామి, పెద్ద ఎత్తున కార్యకర్తలున్నారు.

# వీర జవానులకు వందనాలు

### 19న జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా వీరజవాన్లకు వందనాలు తెలుపుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని బిజెపి నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆద్వర్యంలో 19న కరీంనగర్‌లని తెలంగాణ చౌక్ నుంచి టవర్‌సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ర్యాలీకి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పాల్గొంటారని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తున్న క్షిపణి వ్యవస్థ ఆయుధాలతో పాకిస్తాన్‌కు నిద్రలేని కాల రాత్రులు గడిపేలా చేశారని, రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన వస్తుందని ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ సంధర్భంగా పోరాడి అమరులైన వీరజవాన్లకు , వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియస్తున్నామన్నారు. జిల్లా, మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆద్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



# డెంగీ నివారణకు కృషి

**ప్రజాపక్షం/ముత్తారం :** డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమరేందర్ రావు అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పగటిపూట కుట్టే దోమవల్ల డెంగ్యూ వ్యాధి వసుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ బోల్లం దీప్తి, వైద్య సిబ్బంది పిహెచ్ఎన్ గ్రేస్ మను, స్టాఫ్ నర్స్ రవళి, ఝాన్సీ, అనిల్, ఫార్మాసిస్టు జగదీష్, ఏఎన్ఎంలు స్రవంతి, రమాదేవి, దుర్గమ్మ, కళావతి, సునీత ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఇన్చార్జులు బొల్లం దీప్తి,లావణ్య, శ్రీను తో పాటు తదితరులు ఆశ వర్కర్లు ఉన్నారు.




# డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** జాతీయ డెంగ్యూ దినం సంధర్భంగా డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, ఇల్లందకుంట వైద్యాధికారి డా.తులసీదాస్‌ల ఆధ్వర్యంలో డెంగ్యూపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. డ్రైడే ఫ్రైడే ప్రతి శుక్రవారం చే యాల్సిందిగా కోరారు. డెంగ్యూ జ్వరం అనేది నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లోనే అధిక శాతం జరుగుతోందన్నారు. దోమల వ్యాప్తితో పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ మరింత మందికి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. వర్షాకాలంలో పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉంచుకోవాలన్నారు. పూలకుండీలు, కొబ్బరి బొండాలు, పాడైపోయిన కూలర్లు, డెంగ్యూ దోమలు తయారయ్యే అవకాశం ఉటుందని, నీరు నిల్వ లేకుండా పొడి వాతా వరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ర్యాలీ తీసి మానవహారం చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, సిహెచ్‌వో శ్యామల, ల్యాబ్ టెక్నీషియన్ సంజీవ్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, విజయశ్రీ, బాల శోరి, ఆశ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకి పరామర్శ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట** : ఇల్లందకుంట మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత ప్రమాదవశాత్తు కాలు విరుగగా విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారి స్వగృహం పాతర్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఈ సంధర్భంగా రజిత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# గొర్రెల కాపరులకు శిక్షణ




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : శుక్రవారం నియోజకవర్గ స్థాయి గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక అమర్చంద్ కళ్యాణ్ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల గొర్రెల కాపరులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పశువర్ధక శాఖ ఐ కార్ డైరెక్టర్ బర్ బుద్దే తో కలిసి మాట్లాడుతూ యాదవులు అంటే నమ్మకం అన్నారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామన్నారు.గొల్ల కురుమలు ఐక్యతగా ఉండి సంఘటితంగా ఉండాలన్నారు. యాదవుల ఉన్నతికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు శాస్త్రవే త్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శంకర్ గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించవలసిన మెలుకోవలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెలకు మెడిసిన్ కిట్టు తో పాటు గొర్రెల కాప రులకు గొడుగులను పంపిణీ చేశారు. గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్ గంటరాములు యాదవ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు. అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.